తెలుగు

# బాలభారతి

ఒకటవ తరగతి



- **Tele-MANAS Program**

**Tele-MANAS (Tele Mental Health Assistance and Networking Across States) (14416/ 1800-89-14416)**

Under the National Mental Health Program, the centrally sponsored scheme 'Tele-MANAS' is being implemented in the state of Maharashtra from October 2022. Under the Tele-MANAS Program, free 24 × 7 integrated and comprehensive mental health services are provided through the helpline number 14416. This includes treatment and counselling by experts for various mental problems. The information provided by you after calling the Tele-MANAS helpline remains completely confidential, so students, parents and teachers should feel free to call the helpline number and tell them about their problems and doubts and get guidance on it. Tell others to take help from this facility as well.

Tele-MANAS app has been launched by the Central Government and is also available in Marathi language. This app provides complete information about mental health. Tele-MANAS app is available free of cost.

ఈ పాఠ్యపుస్తకం రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ సంస్థ మహారాష్ట్ర, పుణె రూపొందించిన విద్యా పాఠ్యప్రణాళిక ప్రకారం తయారు చేయబడి వారి ద్వారా ధ్రువీకరింపబడినది. ప్రభుత్వ తీర్మానం క్రమ సంఖ్య : అభ్యాస్-2116/(ప్ర.క్ర. 43/16) ఎస్‌డి-4 తేది 25.04.2016 ప్రకారం ఏర్పాటైన సమన్వయ సమితి యొక్క తేది 16.04.2025 నాటి సమావేశంలో ఈ పాఠ్య పుస్తకాన్ని 2025-2026 విద్యా సంవత్సరం నుండి నిర్దేశించుటకుగాను అనుమతి ఇవ్వబడినది.

# తెలుగు
# బాలభారతి
## ఒకటవ తరగతి



మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ, పుణె-411 004.

ప్రక్కనున్న చదరంలోని క్యూఆర్ కోడ్ (QR CODE) ను స్మార్ట్ ఫోన్‌తో స్కాన్ చేసినచో మీకు డిజిటల్ పాఠ్యపుస్తకం మరియు పాఠ్యపుస్తకంలోని అంశాలకు సంబంధించిన దృశ్య, శ్రవణ, దృశ్య-శ్రవణ స్వరూపంలోని అధ్యయన-అధ్యాపన సాహిత్యం లభిస్తుంది.

ప్రథమ ముద్రణ: 2025
పునర్ముద్రణ: 2026

© మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్య ప్రణాళిక పరిశోధన సంస్థ, పుణె–411004.

ఈ పుస్తకమునకు సంబంధించిన సర్వహక్కులు మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్య ప్రణాళిక పరిశోధన సంస్థవి. ఈ పుస్తకము నందలి ఏ భాగమును సంచాలకులు, మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ వారి లిఖిత అనుమతి లేకుండా ఉటంకించటం చేయరాదు.

## తెలుగు భాషాసమితి

శ్రీమతి భమిడిపాటి శారద, అధ్యక్షులు
శ్రీమతి విద్యా బెనర్జి, సభ్యులు
శ్రీ కే. వై. కొండన్న, సభ్యులు
శ్రీ భూమనపల్లి విజయభాస్కర్ రెడ్డి, సభ్యులు
శ్రీమతి ఏ. ఎస్. యాదవ్, సభ్యులు
శ్రీ రాజ్‌కుమార్ ముత్యాల్‌వార్, సభ్యులు
శ్రీ ప్రభాకర్ భీమనాథ్, సభ్యులు
శ్రీమతి రేఖ దాసరి, సభ్యులు
శ్రీమతి శివకుమారి కుందర, సభ్యులు
డా॥ శ్రీమతి తులసి భారత్ భూషణ్, సభ్య కార్యదర్శి

## Telugu Language Committee

**Smt. Bhamidipati Sarada,** Chair Person
**Smt. Vidya Benerji**, Member
**Sri. K.Y. Kondanna,** Member
**Sri. B. Vijaybhaskar Reddy,** Member
**Smt. A.S. Yadav,** Member
**Sri. Rajkumar Mutyalwar,** Member
**Sri. Prabhakar Bhimnath,** Member
**Smt. Rekha Dasari,** Member
**Smt. Sivakumari Kundara,** Member
**Dr. Smt. Thulasi Bharat Bhushan,**
Member - Secretary

సంయోజకులు : డా. శ్రీమతి తులసీ భారత్‌భూషణ్
విశేషాధికారిణి (వి.క.), తెలుగు,
పాఠ్యపుస్తక సంస్థ, పుణె.

**Co-ordination**
**Dr. Smt. Thulasi Bharat Bhushan,**
Special Officer - Telugu (C.B.)

ముఖ చిత్రము : శ్రీ భటు రాందాస్ బాగలే
చిత్రములు : శ్రీ భటు రాందాస్ బాగలే

**Cover & Illustration**
**Sri. Bhatu Ramdas Bagale**

అక్షర కూర్పు : విజయ్ ఆర్ట్ ప్రింటర్స్, పుణె
కాగితం : 70 జి.ఎస్.ఎమ్. క్రీమ్‌వోవ్

Type Setting : M/s. Vijay Art Printers, Pune
Paper : 70 GSM Creamwove
Print Order No. : N/PB/2026-27/(400)
Printer : Sharp Industries, Raigad

ప్రకాశకులు
శ్రీ సచిన్ కిసన్ మెహతా
నియంత్రకులు I/C
మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ ప్రభాదేవి, ముంబయి – 25

**Publisher**
**Sri. Sachin Kisan Mehata,**
Controller, I/c

నిర్మితి
శ్రీమతి మితాలి శితప్
ముఖ్య నిర్మితి అధికారి I/C
శ్రీ రాజేంద్ర పాండ్లోస్కర్
నిర్మితి అధికారి

**Production**
**Smt. Mitali Shitap**
Chief Production Officer, I/c
**Sri. Rajendra Pandloskar**
Production Officer

## భారత సంవిధానము

### ప్రస్తావన

**భారతదేశ ప్రజలమగు మేము**, భారతదేశమును **సార్వభౌమ్య**
**సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణరాజ్యముగ**
నెలకొల్పుటకు మరియు అందలి పౌరులెల్లరకు
సామాజిక, ఆర్థిక, రాజకీయ **న్యాయమును**,
భావము, భావప్రకటన, విశ్వాసము,
ధర్మము, ఆరాధన -- వీటి **స్వాతంత్ర్యమును**,
అంతస్తులోను, అవకాశములోను **సమానత్వమును**
చేకూర్చుటకు; మరియు వారందరిలో
వ్యక్తి గౌరవమును, జాత్యైక్యతను,
అఖండతను తప్పక ఒనగూర్చు **సౌభ్రాత్రమును**,
పెంపొందించుటకు; సత్యనిష్ఠా పూర్వకముగ తీర్మానించుకొని,
ఈ 1949వ సంవత్సరము నవంబరు ఇరువది యారవ
దినమున **మా సంవిధాన సభయందు ఇందుమూలముగ,**
**ఈ సంవిధానమును అంగీకరించి, అధిశాసనము చేసి**
**మాకు మేము ఇచ్చుకొన్నవారమైతిమి.**

## భారత సంవిధానము

## పార్ట్ - IV A

## ప్రాథమిక బాధ్యతలు

**51 ఎ) ప్రాథమిక బాధ్యతలు**

**ప్రతి పౌరుడు ఈ క్రింది బాధ్యతలను మనసారా స్వీకరించి బాధ్యతాయుతంగా ప్రవర్తించవలెను.**

ఎ) రాజ్యాంగ శాసనబద్ధుడై యుండుట. శాసనమందలి ఆశయములనూ, శాసనం స్థాపించే సంస్థలనూ, జాతీయ పతాకాన్ని, జాతీయ గీతాన్ని అంకితభావంతో గౌరవించుట.

బి) స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తితో అన్ని రంగాలలో వ్యవహరించుట.

సి) దేశ సార్వభౌమత్వాన్ని, సమన్వయతనూ, సమగ్రతను రక్షించుట.

డి) దేశరక్షణలో అనుక్షణం సంసిద్ధుడై ఉండుట.

ఇ) ప్రజాజీవనంలో అన్యోన్యతనూ, భ్రాతృభావాన్ని పోషించుట, మత, భాష ప్రాంతీయతత్వాలకు వర్గవైరుధ్యములకు అతీతముగా ఉండుట. స్త్రీలను అగౌరవపరచే ఆచారములను విడనాడుట.

ఎఫ్) అమూల్యమైన భారతీయ చారిత్రక సంపదనూ, సుసంపన్న సంస్కృతినీ పరిరక్షించుట.

జి) పర్యావరణాన్ని అడవులను, కొలనులనూ, నదులనూ రక్షించుట, అభివృద్ధి పరచుట, మృగరక్షణ జలజంతు జీవరాసులపై కరుణార్ద్రత.

హెచ్) శాస్త్రీయ మరియు మానవతా దృక్పథాలను అలవరచుకొనుట, జిజ్ఞాసను పెంపొందించు కొనుట, సంస్కరణ తత్వమును పెంపొందించుట.

ఐ) హింసను విడనాడుట, ప్రజల ఆస్తుల విధ్వంసం చర్యలను నిరోధించుట.

జె) వ్యక్తిత్వ శక్తి సామర్థ్యాల ఔన్నత్యాన్ని పెంపొందించుకొనుట ద్వారా మరియూ సమిష్టికృషి ద్వారా అన్ని రంగాలలో గణనీయమైన స్థాయిని చేరుటకొరకు, శిఖరాగ్ర సాధనకొరకు నిరంతరంకృషి సల్పుట.

కె) రక్షకులు లేదా సంరక్షకులుగా ఉన్నవారందరూ 6 నుంచి 14 సంవత్సరముల లోపల పసివారికి విద్యాభ్యాసము చేయు అవకాశమును కల్పించవలెను.

## జాతీయ గీతము

జనగణమన – అధినాయక జయ హే
భారత – భాగ్యవిధాతా
పంజాబ, సింధు, గుజరాత, మరాఠా,
ద్రావిడ, ఉత్కల, బంగ,
వింధ్య, హిమాచల, యమునా, గంగా,
ఉచ్ఛల జలధితరంగ,
తవ శుభ నామే జాగే, తవ శుభ ఆశిస మాగే,
గాహే తవ జయగాథా,
జనగణ మంగలదాయక జయ హే,
భారత – భాగ్యవిధాతా
జయ హే, జయ హే, జయ హే,
జయ జయ జయ, జయ హే

## ప్రతిజ్ఞ

భారతదేశం నా మాతృభూమి. భారతీయులందరు నా సహోదరులు.

నేను నా దేశాన్ని ప్రేమిస్తున్నాను. సుసంపన్నమైన, బహువిధమైన నా దేశ వారసత్వ సంపద నాకు గర్వకారణం. దీనికి అర్హత పొందడానికి సర్వదా నేను కృషిచేస్తాను.

నా తల్లిదండ్రుల్ని, ఉపాధ్యాయుల్ని, పెద్దలందర్ని గౌరవిస్తాను. ప్రతివారితోను మర్యాదగా నడచుకొంటాను.

నా దేశంపట్ల, నా ప్రజలపట్ల సేవానిరతితో ఉంటానని ప్రతిజ్ఞ చేస్తున్నాను. వారి శ్రేయోభివృద్ధులే నా ఆనందానికి మూలం.

# ప్రస్తావన

బాల మిత్రులారా!

మీరు ఈ సంవత్సరం ఒకటవ తరగతిలోకి వచ్చారు. మీకు హృదయపూర్వక స్వాగతం. తెలుగు బాలభారతి ఒకటవ తరగతి ప్రథమ భాష పాఠ్యపుస్తకాన్ని మీకు అందిస్తున్నందులకు చాలా ఆనందంగా ఉంది.

జాతీయ విద్యావిధానం 2020 మరియు దానిపై ఆధారపడిన మూలాధార విద్యాపాఠ్యప్రణాళిక:2024ను దృష్టిలోనుంచుకొని తయారుచేసిన ఈ పాఠ్యపుస్తకం మీకు తప్పక నచ్చుతుంది. ఒకటవ తరగతిలోకి వచ్చేముందు ఇంటి నుండియే మీకు కొన్ని పాటలు, కథలు మొదలగు వాటిద్వారా తెలుగుభాష పరిచయం అయింది. ఈ సంవత్సరం కూడా మీకు పాఠ్యపుస్తకంద్వారా చిత్రసంభాషణ, పాటలు, కథలు, చిత్రకథలు, వర్ణమాల, గుణింతాలు, భాషాప్రహేళికలు, భాషాక్రీడలు మరియు కృత్యాలు వంటి వివిధ అంశాలు నూతనంగా నేర్చుకొనుటకు లభిస్తాయి. మీ భాషాశిక్షణ పునాది దృఢంగా ఉండుటకు, మీకు తెలుగు బాగుగా మాట్లాడటం, చదవటం, రాయటం రావాలనే దృక్కోణంలో ఈ పాఠ్యపుస్తకం ఎంతో దోహదపడగలదు. మీ భాషాశిక్షణ మనోరంజకంగా ఉండుటకు ఈ పాఠ్యపుస్తకంలో ఆశయానుగుణంగా ఆకర్షణీయమైన భావవ్యక్తీకరణ చిత్రాలను ఇవ్వడం జరిగింది.

ఈ పాఠ్యపుస్తకంలో అనేక గేయాలు ఉన్నాయి. ఈ గేయాలన్నీ మీరు అభినయపూర్వకంగా, లయబద్ధంగా పాడగలిగినవిగా ఉన్నాయి. ఈ గేయాలను పాడుతున్నపుడు మీకు చాలా ఆనందం కలుగుతుంది. పాఠ్యపుస్తకంలో చిత్రసహితమైన అదనపు పఠనాంశాలు, చిత్రకథలు, వివిధ కథలను విన్నా, చదివినా చాలా గమ్మత్తుగా అనిపిస్తాయి. కథలు వింటున్నపుడు, చెబుతున్నపుడు తప్పకుండా అందులో మీరు మైమరిచిపోతారు. పాఠ్యపుస్తకంలోని చిత్రకథలను చూస్తున్నపుడు మీరు అందులోని సంఘటనలతో కలిసిపోయి దానికి సంబంధించిన ఎన్నో కబుర్లు చెప్పుకుంటారు, చర్చలు చేస్తారు.

మీరు మెల్లమెల్లగా అక్షరాలను, గుణింతాలను గుర్తించునట్లుగా పాఠ్యపుస్తకంలో అక్షరాలు, పఠనాంశాలను ఒక పద్ధతి ప్రకారం రచించడం జరిగింది. వాటిని నేర్పుటకు ఉద్దేశించబడిన పఠన పాఠ్యాంశాలను పఠించగలుగునట్లు గావించిన చిత్రసహితమైన పఠన పాఠాల రచన, వాటి కూర్పు మీకు తప్పక నచ్చుతుంది. అక్షరాలు నేర్చుకుంటున్నపుడు చిత్రాలను బట్టి పదాలను గుర్తించుట, పదాలలోని ఒకే మాదిరి అక్షరాలను గుర్తించుట, అక్షరాలను దిద్దుట, అక్షరాలను రాయుట వంటి అభ్యాసంతో ఒక్కొక్క అక్షరం గుణింతపు గుర్తులను మీరు నేర్చుకోవలసి ఉంటుంది. అక్షరాలు మరియు గుణింతాల పరిచయం జరిగిన తరువాత మీరు మెల్లమెల్లగా చిన్నచిన్న పదాలను రాయవలసి ఉంటుంది. ఆ తరువాత చిన్నచిన్న వాక్యాలు కూడా రాయగలరు. పదాలకు సంబంధించిన అనేక ఆటలు ఇవ్వబడినవి. భాషను అభ్యాసం ద్వారా పటిష్ఠం చేసుకుంటూ, ఆడుతూ పాడుతూ నేర్చుకోవాలి.

పాఠ్యపుస్తకంలోని ఈ అంశాలన్నిటి ద్వారా మీకు భాషా సంబంధిత పరిచయం అధిక దృఢతరం అవుతూ పోతుంది. మొదటి సంవత్సరం చివరికి మీరు తెలుగుభాషను బాగుగా మాట్లాడుట, చదువుట, రాయుటను నేర్చుకుంటారు. బాలమిత్రులారా! ఆనందంగా తెలుగును నేర్చుకోండి. అందుకోసం మీ అందరకు హృదయపూర్వకమైన శుభాకాంక్షలు!

(కృష్ణకుమార్ భాస్కర్‌రావు పాటిల్)

**సంచాలకులు,**

మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్య పుస్తక నిర్మితి మరియు

పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ, పుణె-411004.

పుణె

తేది : 30 ఏప్రిల్ 2025

భారతీయ సౌరమాన తేది : 10 వైశాఖం 1947, అక్షయ తృతీయ

## ఒకటవ తరగతి తెలుగు బాలభారతి (ప్రథమ భాష)
## అధ్యయన ఫలితాల జాబిత

| CG | సామర్థ్యము/ క్షమత | అధ్యయన ఫలితాలు క్ర.సం. | వివరణ (Statement) | పుట సంఖ్యలు |
|---|---|---|---|---|
| 9 | 9.1 | 9.1.1.1<br>9.1.2.1 | అధిక నిడివిగల అపరిచిత గేయాలు, పెద్ద పెద్ద వాక్యాల కథలను (4 నుండి 8 వాక్యాలు) శ్రద్ధగా విని, వాటి గురించి మాట్లాడి, ప్రశ్నలను అడుగుతారు.<br>పొడవైన (10 పంక్తులు) గేయాలు/కవితలు పాడుతారు. బిగ్గరగా పాడి పునరావృతం చేస్తారు. | 1, 2, 12, 16, 51, 62, 32, 54<br>2, 12, 16, 40 |
| | 9.3 | 9.3.1.1<br>9.3.2.1 | సంభాషణలో పాల్గొంటారు. మాట్లాడటానికి, తమవంతు సమయం కోసం వేచిచూస్తూ ఇతరులను మాట్లాడనిస్తారు.<br>తరగతిలో చదివి చూపించిన లేదా చర్చించబడిన సమాచార కథేతర లక్ష్యాలతో సొంత అనుభవం నుండి పొందిన జ్ఞానాన్ని సమర్థవంతంగా అనుసంధానిస్తారు మరియు దాని గురించి మట్లాడనిస్తారు. | 9, 17, 28, 44<br>47, 57, 83 |
| | 9.4 | 9.4.1.1<br>9.4.2.1 | అనేక సాధారణ కృత్యాలతో కూడిన సూచనలను అనుసరిస్తారు. (ఒకసారి 8-9 సూచనలు ఇచ్చిన యెడల)<br>అనేక సాధారణ కృత్యాలతో కూడిన స్పష్టమైన సూచనలను యిస్తారు. (8-9 సూచనలు ఒకేసారియిస్తే) | 3, 5, 17, 25, 28, 80, 33, 85 |
| | 9.5 | 9.5.1.1 | ఇతివృత్తం మరియు కథాకథనం, పాత్రల ఉద్దేశాన్ని అర్థం చేసుకొని వివరిస్తారు మరియు కథను విభిన్నంగా చెబుతారు. | 8, 20, 80, 36 |
| | 9.6 | 9.6.1.1 | సాధారణ కథలు మరియు పాత్రలతో పాటు స్వంత చిన్న కథలను చెబుతారు. | 8,20,29,36,80 |
| | 9.7 | 9.7.1.1 | చిత్ర మరియు సందర్భం ఆధారంగా తెలియని పదాల అర్థాన్ని అంచనా వేస్తారు. | 16, 25 |
| 10 | 10.2 | 10.2.2.1 | సాధారణ విరామ చిహ్నలను గుర్తిస్తారు. (పూర్ణ విరామం, ప్రశ్నార్థకం) | 85,86,88 |
| | 10.3 | 10.3.1.1<br>10.3.2.1 | అన్ని అక్షరాలను గుర్తిస్తారు మరియు వాటికి సంబంధించిన శబ్దాలు అనుసంధానం చేస్తారు.<br>ఎక్కువ అక్షరాలు గల పదాలు చదువుతారు. | 6, 14, 22, 30, 34, 38, 42, 46, 50, 52, 56, 58, 64, 68, 73, 78, 87, 88 |
| | 10.4 | 10.4.1.1 | సరియైన ఉచ్చారణ మరియు ధ్వని విరామాలతో సహా చిన్న పరిచ్ఛేదమును తప్పులు లేకుండా చదువుతారు. | 85,86,88 |
| | 10.5 | 10.5.1.1<br>10.5.2.1 | దృశ్యం/చిత్రాలు మరియు విషయం అతి కొద్దిపాటి అంశాలుగల (టెక్స్ట్) పుస్తకాలను స్వతంత్రంగా చదవడం ప్రారంభిస్తారు.<br>అపరిచిత కథల పుస్తకాలను చదువుతారు. ఉపాధ్యాయుల మార్గదర్శనంలో వాటిని అర్థం చేసుకుంటారు. | 80, 29, 86<br>80, 86 |
| | 10.6 | 10.6.1.1 | చిన్న గేయాన్ని చదివి అందులోని పదాల అర్థాలను చెబుతారు. | 12,47,54,62 |
| | 10.7 | 10.7.1.1 | ఆటలు ఆడటానికి సులభమైన సూచనలను చదివి, ఆ విధంగా సమూహాలలో ఆడుతారు. | 28, 57, 24 |
| | 10.8 | 10.8.2.1<br><br>10.8.3.1<br>10.8.4.1<br>10.8.5.1<br>10.8.5.2 | మూడు లేదా నాలుగు అక్షరాల పదాలను ఉక్త లేఖనం రాస్తారు.<br>పిల్లలకు కార్డులపై, బోర్డుపై గల మరియు భాషా పెట్టెలోని పదాలను చూసి వ్రాయమని చెపుతారు.<br>చిత్రాలను క్రమంలో ఏర్పాటు చేసివాటితో పాటు చిన్న చిన్న వాక్యాలను రాస్తారు.<br>పదాలు మరియు చిన్న వాక్యాలను వ్రాసి బొమ్మల పట్టీలను వర్ణిస్తారు.<br>సంఘటన మరియు అనుభవాలను వర్ణించుటకు చిన్న వాక్యాలను రాస్తారు.<br>తరగతిలో రోజువారీ సూచనలు వ్రాయిస్తారు. | 19, 23, 27, 65, 67, 69,74<br>80, 86, 87<br>60, 61, 87<br>87, 88<br>4, 5, 28 |
| | 10.8 | 10.9.1.1 | ఏయే పుస్తకాలు ఇష్టమో చెబుతారు. చిన్నపుస్తకాలను నియత పఠనం చేస్తారు. | 29, 82, 86, 88 |

**ఒకటవ తరగతి విద్యార్థులు సంవత్సరం చివరివరకు కనీసం పైన పేర్కొన్న అధ్యయన ఫలితాలను సాధించాలి. ఇచ్చిన పుటల సంఖ్యలలోనివి మాత్రమేగాక పుస్తకంలోని ఇతర పాఠ్యాంశాల ద్వారాకూడా అధ్యయన ఫలితాలు సాధించవచ్చు.**

## ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు.....

పిల్లలలో నేర్చుకోవడం అను ప్రక్రియ పుట్టుక నుండియే వినడం-చూడడం-అనుకరించడం ద్వారా ప్రారంభమౌతుందనే విషయం అందరికి విదితమే. పిల్లలు పాఠశాలలో ప్రవేశించేటప్పటికే ఇల్లు-కుటుంబం-పరిసరాల ద్వారా మాట్లాడే, అర్థం చేసుకొనే పరిజ్ఞానాన్ని కలిగి వుంటారు. ఇది అనియత భాషా పరిజ్ఞానం. దీనిని నియత పరిజ్ఞానంలోనికి తీసుకువెళ్ళే బాధ్యత వారికి పాఠ్యపుస్తకమును అధ్యాపనము చేయు వారి మీద ఉంటుంది. ప్రస్తుత పాఠ్యపుస్తకం విద్యార్థులు పాఠ్యప్రణాళిక అనుసారం ఆశించిన అధ్యయన ఫలితాలను పొందుటకు అనుగుణంగా రూపొందించబడినది. కావున 'అధ్యయన-అధ్యాపన ప్రక్రియ అధ్యయన ఫలితాలు' మరియు క్రింద నీయబడిన సూచనల వివరణ ఆధారంగా ఈ పుస్తకమును ప్రభావవంతముగా అధ్యాపనము చేయవలసియున్నది. ఇందులకు సహాయకారిగా ఆయా పాఠాలకు తగిన సూచనలు కింద ఇవ్వబడినవి.

- గేయానికి లయబద్ధమైన బాణీని (ట్యూన్) కూర్చి విద్యార్థులతో అభినయంతో పాడించండి. • దేశభక్తికి, సత్ప్రవర్తనకు బీజాలు వేయండి. (పే. 1)
- చిత్రాన్ని చూసి పాఠశాల ప్రవేశ ఉత్సవ విశేషాలను వివరిస్తూ స్వేచ్ఛగా సంభాషింప చేయండి. పిల్లలు వారి పాఠశాల అనుభవాలను పంచుకొనునట్లు ప్రోత్సహించండి. • పిల్లలు బడి అంటే ఇష్టపడేలా ఆనందదాయకమైన వాతావరణాన్ని కల్పించండి. (పే. 2)
- అక్షరాలు దిద్దుటకు, రాయుటకుగాను బలపం, పెన్సిల్ పట్టుచిక్కించుకొనుటకు సంసిద్ధులను చేయాలి. (పే. 3)
- చిత్రాన్ని గురించి స్వేచ్ఛగా సంభాషించునట్లు చూడండి. • స్తంభాలాట, చుకుచుకు పుల్ల మొ. ఆటలను నేర్పించండి. (పే. 4)
- సూచనలను అర్థం చేసుకుంటూ కృత్యం చేసేలా చూడాలి. (పే. 5)
- చిత్రకథను విద్యార్థులు ఇంటిభాషలో కథను చెప్పుటకు సహాయపడండి. • స్నేహం ప్రాముఖ్యతను వివరించండి. (పే. 8)
- విద్యార్థులు తమ కుటుంబం గురించి ఇంటి భాషలో స్వేచ్ఛగా సంభాషించునట్లు చూడండి. • కృత్యాన్ని చేయుటలో సహాయపడండి. (పే. 9)
- తగిన అభినయంతో పాడించండి. • గేయం గురించి చర్చించండి. • మంచి అలవాట్లు నేర్చుకునేలా ప్రోత్సహించండి. (పే. 16)
- కథను లయబద్ధంగా చదివించండి. నాటకీకరణ చేయించండి. తరగతిలో తాడును కట్టి కథల పుస్తకాలను వేలడదీసి తాడుగ్రంథాలయాన్ని ఏర్పాటు చేయండి. (పే. 20)
- చిత్రంలో ఉన్న వాహనాలను పరిచయం చేసి, వాటి పేర్లను విద్యార్థులచే చెప్పించండి. • ఏఏ వాహనాలు ఏఏ మార్గాలలో ప్రయాణిస్తాయో మాటామంతి ద్వారా చర్చ జరపండి. (పే. 21)
- చిత్రాల ఆధారంగా విద్యార్థులకు రహదారి నియమాలు నేర్పండి. • తప్పక పాటించేలా చూడండి. (పే. 25)
- నిత్య జీవితంలో పాఠశాలలో ఇన్‌ఫర్‌మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ పరికరాల ఉపయోగం గూర్చి చర్చించాలి. • విద్యార్థులచే మరికొన్ని ఆధునిక సామాగ్రిని తయారుచేయించండి. ఆ సందర్భంగా వారు సూచనలను పాటించుచు, ఒకరికొకరు సూచనలు ఇచ్చుకుంటూ కృత్యం చేయాలి. (పే. 28)
- చిత్రాల ఆధారంగా విద్యార్థులతో కథ చెప్పించండి. • సమస్యను పరిష్కరించుకునే విధానం పై కథద్వారా తెలుసుకునేటట్లు వివరించండి మరికొన్ని పరిచిత కథలను వివరించండి. (పే. 29)
- ఆహ్లాదకరమైన వాతావరణంలో మరికొన్ని ప్రాణుల గురించి, వాటి అరుపుల గురించి విద్యార్థులతో సంభాషించండి. (పే. 32)
- తరగతిలోని విద్యార్థులచే మొక్కలు నాటించండి. • పర్యావరణ పరిరక్షణకై ప్రోత్సహించండి. (పే. 48)
- ఒక్కొక్క రుచికి సంబంధించి పిల్లలకు తెలిసిన ఇతర పదార్థాల పేర్లు చెప్పమనండి. ఉదా: తీపి-చక్కెర, లడ్డు. • వారికి ఇష్టమైన రుచుల గురించి స్వేచ్ఛగా సంభాషింప చేయండి. • చేదుతో సహా అన్ని రుచులు ఆరోగ్యానికి మంచివే అని తెల్పండి. (పే. 44)
- సీతాకోకచిలుకలు, తూనీగలు, మరి ఏ ప్రాణులనైనా పట్టుకొనుట, ఇబ్బంది పెట్టరాదనే విషయాన్ని, సున్నితమైన, సకారాత్మకమైన ఉదాహరణలతో తెలియచేయండి. విద్యార్థులు తమ అనుభవాలను పంచుకొనుటకు అవకాశము ఇవ్వండి. (పే. 40)

# విషయ సూచిక


1. వందనం వందనం (దేశభక్తి గేయం) ... 1
2. మన బడి ... 2
3. చుక్క చుక్క కలుపు (గేయం) ... 3
4. ఉద్యానవనం (సంభాషణ చిత్రం) ... 4
5. ముద్రలతో బొమ్మలు గీద్దాం (కృత్యం) ... 5
6. అక్షరాల పరిచయం (ల-అ-త) ... 6
7. కుందేలు విందు (చిత్రకథ) ... 8
8. మా కుటుంబం (సంభాషణ పాఠం) ... 9
9. అక్షరాల పరిచయం (అం-అః, ఆ-ట) ... 10
10. వానా వచ్చే - వానా వచ్చే (గేయం) ... 12
11. అక్షరాల పరిచయం (ర-ఠ, ఈ-ఝ) ... 14
12. మా చిన్నిబాబు (గేయం) ... 16
13. అక్షరాల పరిచయం (గ-స-న) ... 18
14. మితిమీరిన ఆశ (చిత్రకథ) ... 20
15. వాహనాలు (గేయం) ... 21
16. అక్షరాల పరిచయం (వ-మ-య) ... 22
17. వ్యాయామం (అభినయ గేయం) ... 24
18. రోడ్డు నియమాలు (పాఠం) ... 25
19. అక్షరాల పరిచయం (ఇ-ఈ-ఐ-ణ) ... 26
20. చేద్దాం-ఆడుదాం-తెలుసుకుందాం (జట్టు పని) . 28
21. తెలివిగల నక్క (చిత్రకథ) ... 29
22. అక్షరాల పరిచయం (ఉ-ఊ-డ-ఢ-ఱ) ... 30
23. పెరట్లో సందడి ... 32
24. అక్షరాల పరిచయం (ద-ధ-థ) ... 34
25. టోపీల వ్యాపారి - కోతులు (చిత్రకథ) ... 36
26. అక్షరాల పరిచయం (ఋ, ౠ, జ-ఞ) ... 38
27. సీతాకోకచిలుక (గేయం) ... 40
28. అక్షరాల పరిచయం (బ-భ-చ-ఛ) ... 42
29. రుచులు ... 44
30. అక్షరాల పరిచయం (ఎ-ఏ-ప-ఫ) ... 46
31. తోటపని (జట్టు పథకం) ... 48
32. అక్షరాల పరిచయం (ఒ-ఓ-ఔ) ... 50
33. అక్షరాల పరిచయం (క-క్ష) ... 52
34. అందరమొకటే-మనమందరమొకటే ... 54
35. అక్షరాల పరిచయం (ఘ-ష-హ) ... 56
36. అక్షరాల పరిచయం (ఖ-శ-ళ) ... 58
37. అక్షర చిత్రమాలిక (అచ్చులు, హల్లులు) ... 60
38. వర్ణమాల పాట (గేయం) ... 62
39. గుణింతాల పరిచయం (ˇ, ా, ి, ీ) ... 64
40. గుణింతాల పరిచయం (ు, ూ) ... 68
41. పదాల తోట (పట్టిక) ... 70
42. గుణింతాల పరిచయం (ృ, ౄ) ... 71
43. గుణింతాల పరిచయం (ె, ే) ... 73
44. ప్రాసపదాలు, నీతివాక్యాలు ... 75
45. గుణింతాల పరిచయం (ై, ొ) ... 76
46. గుణింతాల పరిచయం (ో, ౌ) ... 78
47. సింహం - చిట్టెలుక ... 80
48. గుణింతాల పరిచయం (ం, ః) ... 81
49. విరామ చిహ్నాలు (సంభాషణ పాఠం) ... 85
50. శివరాయని బాల్యం (పాఠం) ... 86
51. సారూప్యద్విత్వాలు ... 87
52. పెళ్ళి భోజనం ... 88



# 1. వందనం వందనం

వందనం వందనం
మన భారత భూమికి వందనం
అమ్మానాన్నకు వందనం
గురువులందరికి వందనం
వందనం వందనం

జాతినేతలకు వందనం
శాస్త్రవేత్తలకు వందనం
అన్నదాతలకు వందనం
వీర సైనికులకు వందనం
వందనం వందనం.

**విందాం, మాట్లాడుకొందాం :**

- మీరు ఎవరికి నమస్కరిస్తారు?
- చిత్రంలో ఎవరెవరున్నారో చెప్పండి.
- జెండాకు వందనం ఎలా చేస్తాము?

## 2. మన బడి

స్వాగతం సుస్వాగతం
చదువుల గుడికి స్వాగతం
బాల బాలికలు రారండి
పలకా బలపం తేరండి
అ ఆ ఇ ఈ దిద్దండి
ఆడుతు పాడుతు నేర్వండి.




విందాం, మాట్లాడుకొందాం : ● మీ బడి పేరు ఏమిటి? ● మీకు బడి ఎలా అనిపించింది? ● మీ కొత్త స్నేహితుల పేర్లు చెప్పండి.

# 3. చుక్క చుక్క కలుపు




చుక్క చుక్క కలుపు
చక్కని గీతై నిలుచు
సన్నని గీతలు, తిన్నని గీతలు
వంకర గీతలు, వాలు గీతలు
అన్నీ నేర్చిన బాలలకు
అంకెలు, అక్షరాలు అతి సులభం.




– డా॥ మంగాదేవి

చుక్కలపై వేలును తిప్పుతూ సరియైన స్థానానికి చేరుస్తా.







విందాం, మాట్లాడుకొందాం : ● మీరు ఏ బొమ్మలు గీస్తారు? ● బొమ్మలను దేనితో గీస్తారు? ● మీరు గీసిన బొమ్మలను ఎవరికి చూపుతారు?

# 4. ఉద్యానవనం




చూద్దాం, మాట్లాడుకొందాం : ● చిత్రంలో పిల్లలు ఏయే ఆటలు ఆడుతున్నారు? ● మీకు ఏ ఆట ఎక్కువ ఇష్టం? ● చెత్తను ఎక్కడ వేయాలి? ● మీరు ఉద్యానవనానికి ఎవరితో వెళతారు?

# 5. ముద్రలతో బొమ్మలు గీద్దాం





నేనేగీస్తా :



విద్యార్థి సూచన : బెండకాయ మొదలగు మరికొన్ని ముద్రలతో మీకు నచ్చిన బొమ్మలను గీయండి.

# 6. అక్షరాల పరిచయం

ల అ త



లడ్డు



అమ్మ



తబల



లత



అల



తల



చుక్కలను కలుపుతూ - చదువుతూ రాస్తా.

ల ల ల ల ల ల

అ అ అ అ అ అ

త త త త త త

ఉపాధ్యాయ సూచన : ● అక్షరాలను గుండ్రంగా, కుదురుగా, దిద్దుటకు, వ్రాయుటకు పలక మరియు కాపీరైట్ పుస్తకంలో వీలైనంత ఎక్కువగా అభ్యాసం చేయించండి. (పుస్తకంలోని అన్ని అక్షరాలకు)

● 'ల' అక్షరాన్ని గుర్తించి '◯' చుడతా.

క ల ప, క ల, అ ల, ల త

ఉదా: క (ల) ప,

● 'అ' అక్షరానికి రంగు వేస్తా.

అ ర క, అ ల, అ ర, అ మ ల

ఉదా: అ ర క

● విందాం-రాద్దాం.

అల

లత

తల

● అక్షరాన్ని అక్షరంతో జతపరుస్తా:

| | |
|---|---|
| ల | అ |
| అ | త |
| త | ల |

● చిత్రాన్ని చిత్రముతో జతపరుస్తా.










పదాలను చదువుతూ, రాస్తా.

అల అల అల అల అల

లత లత లత లత లత

తల తల తల తల తల

ఉపాధ్యాయ సూచన : ● మరికొన్ని ఆకర్షణీయమైన అభ్యాసాలు చేయించండి (పుస్తకంలోని అన్ని అక్షరాలకు).

# 7. కుందేలు విందు




**చూద్దాం, మాట్లాడుకొందాం :**
- వలలో ఎవరెవరు చిక్కుకున్నారు?
- వలనుండి అందరూ ఎలా తప్పించుకున్నారు?
- కుందేలు పెట్టిన భోజనం ఎవరెవరికి నచ్చింది?
- మీరు మీ స్నేహితులకు సహాయం చేశారా?

# 8. మా కుటుంబం

ఉపాధ్యాయురాలు : ఈ రోజు మనము ఒక సరదా కృత్యము చేద్దామా?

విద్యార్థులు : (సంతోషంగా) అలాగే టీచర్!

ఉపాధ్యాయురాలు : దాని కొరకు నేను తెమ్మన్నవి అన్నీ తెచ్చారా?

విద్యార్థులు : తెచ్చామండి!

ఉపాధ్యాయురాలు : ముందు మనం కొంచెం కబుర్లు చెప్పుకుందామా!
ఒక్కొక్కరుగా మీ ఇంట్లో ఎవరెవరు ఉంటారో చెప్పండి.

గోపి : మా ఇంట్లో అమ్మ, నాన్న, నేను ఉంటాము.

శ్యామల : మా ఇంట్లో తాతయ్య, నానమ్మ, నాన్న, అమ్మ, తమ్ముడు, నేను ఉంటాము.

ఇమ్రాన్ : మా ఇంట్లో అబ్బా, అమ్మీ, భయ్యా, నేను ఉంటాము.

పీటర్ : మా ఇంట్లో అమ్మ, నాన్న, చెల్లి, నేను, మా బాబాయ్, పిన్ని ఉంటాము.

ఉపాధ్యాయురాలు : ఇలా మన ఇంట్లో వాళ్ళను అందరిని కలిపి ఏమంటారో మీకు తెలుసా?
మన ఇంట్లో వాళ్ళను అందరిని కలిపి 'కుటుంబం' అని అంటారు.
ఇప్పుడు మీరు తెచ్చిన ఫోటోలను చార్టుపై అతికించండి.



**విందాం, మాట్లాడుకొందాం :** ● మీ ఇంట్లో ఎవరెవరు ఉంటారో చెప్పండి. ● ఇంట్లో మీరు ఏయే పనులు చేస్తారు? ● బాబాయ్ అంటే ఎవరు? ● మీ కుటుంబములోని వాళ్ళ పేర్లు చెప్పండి. పిన్ని అని ఎవరిని పిలుస్తారు? ● అమ్మకు అమ్మను ఏమంటారు?

# 9. అక్షరాల పరిచయం

అం | అః | ఆ | ట



అందలం

అః

అః



ఆవు



టముకు



అందెలు

అః



ఆట



టమాట

అంత

తటతట

చుక్కలను కలుపుతూ - చదువుతూ రాస్తా.

అం అం అం అం

అః అః అః అః అః

ఆ ఆ ఆ ఆ ఆ

ట ట ట ట ట

- చిత్రాలను అక్షరాలతో జతపరుస్తా.

ఆ ఉ అ త ట







- 'ఆ' అక్షరాన్ని గుర్తించి వలయంచుట్టి రంగు వేస్తా.




పదాలను చూసి, రాస్తా.

అంత అంత అంత అంత అంత

అః అః అః అః అః అః

ఆట ఆట ఆట ఆట ఆట

తటతట తటతట తటతట

# 10. వానావచ్చే-వానావచ్చే



వానావచ్చే వానావచ్చే
చిటపట చినుకుల వానావచ్చే
వానపాటలు పాడెదము
ఆటలు ఎన్నో ఆడెదము
పడవలు చేసి వదిలెదము
గొడుగులు పట్టుక మురిసెదము
వానావచ్చే వానావచ్చే
చిటపట చినుకుల వానావచ్చే

**విందాం, మాట్లాడుకొందాం :**
- వాన ఎలా కురుస్తుంది?
- వానలో మీరు ఎలా ఆనందిస్తారు?
- వానలో తడవకుండా ఉండటానికి ఏమేమి ఉపయోగిస్తారు?

**ఉపాధ్యాయ సూచన :**
- పదాలకు అర్థం చెబుతూ, వివిధ రకాలుగా ప్రశ్నిస్తూ పిల్లలను గేయం గురించి సంభాషింప జేయండి.

● గొడుగు చిత్రాన్ని గీద్దాం రంగులు వేద్దాం.



ఉపాధ్యాయ సూచన : ● గొడుగు ఉపయోగాలను విద్యార్థులతో చెప్పించండి.

● కాగితంతో పడవను చేద్దామా!



1. చతురస్ర ఆకారపు కాగితాన్ని తీసుకొండి.



2. దాన్ని సగానికి మడవండి.



3. మడచిన కాగితాన్ని మరలా సగానికి మడవండి.



4. పై పొర సగాన్ని వెనుకకు మడవండి.



5. మిగతా మూడు పొరలను అవతలి వైపునకు మడవండి.



6. త్రిభుజాకారం పొరల మధ్యలో గుంటగా చేసి ఎదురెదురుగా నొక్కండి.



7. మడచిన వాటిని రెండువైపులా పట్టుకొని తెరవండి.



చూచారా! పడవ తయారైంది. పడవల్ని నీటితొట్టిలో వదులుదామా!

ఉపాధ్యాయ సూచన : ● విద్యార్థులను జట్లుగా చేయండి. ●ప్రతి జట్టు దగ్గరకు వెళ్ళి అంచెల వారిగా కాగితం మడవటం-పడవను చేయటం నేర్పండి. ● విద్యార్థులు చేసిన పడవలపై వారి పేర్లు రాయండి. ● వాటిని పిల్లలు నీటితొట్టిలో వదిలి ఆనందించేలా చేయండి.

# 11. అక్షరాల పరిచయం

| ర | ఠ | ఈ | ఝ |
|---|---|---|---|



రథం



కంఠము



ఈగ



ఝషం



అర



శఠగోపం



ఈత



ఝరం

చుక్కలను కలుపుతూ - చదువుతూ రాస్తా.

ర ర ర ర ర ర

ఠ ఠ ఠ ఠ ఠ ఠ

ఈ ఈ ఈ ఈ ఈ

ఝ ఝ ఝ ఝ

- గొలుసుతో 'ర' అక్షరమును కలుపుతూ రాస్తా.

అ ర, ర మ ణ, రం గు, చ ద ర, ధ ర

- పదాన్ని అదే పదంతో జతపరుస్తా.

| | |
|---|---|
| అర | ఆట |
| ఆట | అర |
| ఊల | ఊత |
| ఊత | ఊల |

- విందాం-రాద్దాం.

ఆట

అర

ఊల

ఊత



చదువుతూ, రాస్తా.

అర

ఆట

ఊల

ఊత

- అక్షరాన్ని చిత్రంతో కలుపుతా.

ర ఊ అ ఝ






# 12. మా చిన్నిబాబు




ఉదయాన్నే లేచాడు చిన్నిబాబు
పళ్ళుతోముకున్నాడు చిన్నిబాబు




మీగడ పాలు తాగాడు చిన్నిబాబు
హుషారు పొందాడు చిన్నిబాబు

పుస్తకాలు తీశాడు చిన్నిబాబు
పాఠాలు చదివాడు చిన్నిబాబు




లాల పోసుకున్నాడు చిన్నిబాబు
జేజేకి మొక్కాడు చిన్నిబాబు

పెరుగుబువ్వ తిన్నాడు చిన్నిబాబు
బడిదుస్తులేశాడు చిన్నిబాబు




వేళకు బడికెళ్ళాడు చిన్నిబాబు
గురువుల మొక్కాడు చిన్నిబాబు




మంచి బాలుడండి మా చిన్నిబాబు
అందరు మెచ్చేటి చిన్నిబాబు

– శ్రీ బెలగావ్ భీమేశ్వరరావు

**విందాం, మాట్లాడుకొందాం :** ● చిన్ని బాబు ఏమేమి చేశాడు? ● మీరు ఎప్పుడు నిద్ర లేస్తారు?

● 'చిన్నిబాబు' పదానికి బదులు 'చిన్నిపాప' లేదా 'మీ పేరు' పెట్టి గేయాన్ని మరలా పాడండి.

ఉదా: ● ఉదయాన్నే లేచింది చిన్నిపాప .... ● ఉదయాన్నే లేచింది సంగీత ....

- ఒకరి తరువాత ఒకరం మేమే చెబుతాం.































- జతపరుస్తా.



**చెప్పుకోండి-చూద్దాం :**

- కిటకిట తలుపులు కిటారు తలుపులు
ఎప్పుడు తెరిచిన చప్పుడు కావు.
ఏమిటవి ?

- పై నొక పలక కిందొక పలక
పలకల నడుమ మెలికల పాము
అది ఏమిటి ?

# 13. అక్షరాల పరిచయం

గ | స | న



గడియారం




సబ్బు



నక్క



గద



సగం



నగ

| | | |
|---|---|---|
| ఈగ | సంత | నటన |
| గలగల | సరసర | నగరం |
| గరగర | సలసల | నలత |

చుక్కలను కలుపుతూ - చదువుతూ రాస్తా.

- 'న' అక్షరంతో వచ్చే పదాలను రాస్తా.




ఉదా. నగరం

(1) ..........................

(2) ..........................

(3) ..........................

చదువుతూ, రాస్తా :

సలసల సలసల సలసల సలసల

గలగల గలగల గలగల గలగల

నగరం నగరం నగరం నగరం

- 'స' అక్షరాన్ని గుర్తించి వలయం చుడతా.

ఇ స క, అ ల స ట, స ల స ల

- 'న' అక్షరాన్ని గుర్తించి గొలుసుతో కలుపుతా.

న గ, న ట న, న గ రం

- విందాం-రాద్దాం.

ఈగ

సంత

నటన

# 14. మితిమీరిన ఆశ




**విందాం, మాట్లాడుకొందాం :** ● కుక్కకు ఏమి దొరికింది? ● కుక్క నీటిలో ఏమి చూచింది? ● కుక్కకు దొరికిన మాంసం నీటిలో ఎందుకు పడింది? ● చివరకు ఏమయ్యింది? ● మీకు తెలిసిన ఇంకొక కథ చెప్పండి.

# 15. వాహనాలు





సైకిలు ఎక్కి మేము సంతకెళ్ళాము

బస్సు ఎక్కి మేము భద్రాచలం వెళ్ళాము



రైలు ఎక్కి మేము రాజమండ్రి వెళ్ళాము



కారు ఎక్కి మేము కాకినాడ వెళ్ళాము

పడవ ఎక్కి మేము పల్లెకు వెళ్ళాము



ఓడ ఎక్కి మేము ఒరిస్సా వెళ్ళాము

విమానం ఎక్కి మేము విశాఖపట్నం వెళ్ళాము.





విందాం, మాట్లాడుకొందాం :

- మీరు రోజూ బడికి ఎలా వెళతారు?
- చిత్రంలో ఏయే వాహనాలు ఉన్నాయి?
- నీకు ఏవాహనం ఎక్కడం ఇష్టం?
- ఈ వాహనాల ఆట బొమ్మలు చూశావా?
- మీకు ఇష్టమైన వాహనం బొమ్మగీయండి.

గబగబా పలుకుదాం - గమ్మత్తు చూద్దాం : నాలుగు నల్ల లారీలు, ఆరు ఎర్ర లారీలు.

# 16. అక్షరాల పరిచయం

| వ | మ | య |
|---|---|---|



వడ



మబ్బు



యజ్ఞం



వల



మర

| | | |
|---|---|---|
| వనం | అమల | ఆయన |
| వరం | రమ | సమయం |



చుక్కలను కలుపుతూ - చదువుతూ రాస్తా.

వ వ వ వ వ వ

మ మ మ మ మ

య య య య

- ఇచ్చిన పదాలలో 'య' అక్షరాన్ని గుర్తించి కింద గీత (——) గీస్తా.

ఆ య న   న య నం   ఊ య ల   స మ యం

- అక్షరాన్ని చిత్రంతో జత చేస్తా :

వ   మ   య






పదాలను చూచి చదువుతూ రాస్తా:

వల వల వల వల వల

మర మర మర మర

ఆయన ఆయన ఆయన

- విందాం-రాద్దాం.   వల   మర   యన

- ఉపక్రమం:

ఇచ్చిన చిత్రాన్ని చూచి దాని ప్రకారం రంగు వేస్తా.





# 17. వ్యాయామం



ఒకటి రెండు నిలబడులేచి



మూడు నాలుగు చేతులు ఎత్తు



ఐదు ఆరు చేతులు దించు



ఏడు ఎనిమిది చేతులు చాచు

తొమ్మిది పది చప్పట్లు కొట్టు



వ్యాయామం చేద్దాం. హుషారుగా ఉందాం.

**విందాం, మాట్లాడుకొందాం :**
- ఈ పాటను పాడుతూ వ్యాయామం చేశారా? మీకు నచ్చిందా?
- మీ ఇంట్లో వ్యాయామం ఎవరెవరు చేస్తారు? ● ఏ రకమైన వ్యాయామం చేస్తారు?

**ఉపాధ్యాయ సూచన :**
- మౌఖిక సూచనలిస్తూ కృత్యం చేయించండి.
- పిల్లలు సూచనలను అర్థం చేసికొని, అనుసరించునట్లు అలవాటు చేయించాలి.

# 18. రోడ్డు నియమాలు



- ఫుట్‌పాత్ పైనే నడవాలి.
- జీబ్రా క్రాసింగ్ వద్దే రోడ్డు దాటాలి.
- ఎరుపు సిగ్నల్ పడితే ఆగాలి.
- ఆకుపచ్చ సిగ్నల్ పడితే దాటాలి.
- రహదారి నియమాలను తప్పక పాటించాలి.

**విందాం, మాట్లాడుకొందాం :**

- మీరు ఎవరితో బయటకు వెళ్తారు?
- మిమ్మల్ని రోడ్డు ఎవరు దాటిస్తారు?
- సిగ్నల్స్ చూశారా?

# 19. అక్షరాల పరిచయం

ఇ | ఈ | ఐ | ణ



ఇల్లు

ఈ

ఈ



ఐదు

ణ

ణ



ఇల

ఈ



ఐరావతం



గణగణ



చుక్కలను కలుపుతూ - చదువుతూ రాస్తా.



- 'ణ' అక్షరాన్ని గొలుసుతో కలుపుతా.

ర మ ణ     స వ ర ణ     గ ణ గ ణ

- 'ఐ' అక్షరాన్ని గుర్తించి వలయం 'o' చుడతా.




పదాలను చూచి చదువుతూ రాస్తా:

ఇల

రమణ

గణగణ

ఇవతల

లవణం

- విందాం-రాద్దాం.  ఇల  రమణ  గణగణ

# 20. చేద్దాం-ఆడుదాం-తెలుసుకుందాం.





టీ.వి.



మొబైల్



కంప్యూటర్



చూద్దాం, మాట్లాడుకొందాం : ● మీరు ఏయే రకాల ఫోన్లు చూశారు? ● టీ.వీ. లో ఏమేమి చూస్తారు?

ఉపాధ్యాయ సూచన : కమ్యూనికేషన్ టెక్నాలజీ పరికరాలను పరిచయం చేయాలి.

# 21. తెలివిగల నక్క



చూద్దాం, మాట్లాడుకొందాం : ● మీకు ఏ పండ్లు ఎక్కువ ఇష్టం? ● ఎత్తులో ఉన్న వస్తువులను ఎలా అందుకుంటారు?
● నక్క పండ్లను ఎలా అందుకుంది? ● తాడు గ్రంథాలయంలోని చిత్రకథల పుస్తకాలను చదువుదామా!

# 22. అక్షరాల పరిచయం

| ఉ | ఊ | డ | ఢ | ఱ |
|---|---|---|---|---|


ఉల్లి


ఊయల


డబ్బా


ఢంకా


ఱంపం


ఉడత


ఊడ


తలగడ

ఉమ ఊట గడ

ఉలవ ఊత గడగడ

చుక్కలను కలుపుతూ, చదువుతూ రాస్తా.

ఉ

ఊ

డ

ఢ

ఱ



పదాలను చూసి పలుకుతూ చదువుతూ రాస్తా.

ఉమ ఉమ ఉమ ఉమ

ఊడ ఊడ ఊడ ఊడ

తలగడ తలగడ తలగడ

- చిత్రాలను పదాలతో జతపరుస్తా.



ఊయల



వడ



ఉడత

- విందాం-రాద్దాం.

ఉమ

ఊడ

తలగడ

- గడిలోని అక్షరాలను, అంకెలను గమనించి కింద అడిగిన విధంగా రాస్తా.

| | | | | | |
|---|---|---|---|---|---|
| ల | త | గ | డ | ఊ | య |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 |

ఉదా॥ 1వ అక్షరం ఏమిటి? దానిని గడిలోరాయండి. ల

- 5వ అక్షరం ఏమిటి? దానిని గడిలో చూచి రాయండి.
- 3,4 అక్షరాలను కలిపి చదవండి. దానిని గడిలో రాయండి.
- 5,6,1 అక్షరాలను కలిపి చదవండి. దానిని గడిలో రాయండి.
- 2, 1 అక్షరాలను కలిపి చదవండి. దానిని గడిలో రాయండి.

# 23. పెరట్లో సందడి



## మా పెరటిలో...

పిల్లికూన పిలిచింది
మ్యావ్ మ్యావ్
కోకిలమ్మ పాడింది
కుహూ కుహూ కుహూ
కుక్కపిల్ల అరిచింది
భౌ భౌ భౌ
కోడిపుంజు కూసింది
కోక్కొరోకో

బుజ్జిమేక రమ్మంది
మే మే మే
కాకి పిల్ల అరిచింది
కావ్ కావ్ కావ్
ఆవు దూడ ఆకలంది
అంబా అంబా అంబా
కోతి పిల్ల వెక్కిరించింది
కిచ్ కిచ్ కిచ్

– శ్రీమతి పురిమళ్ళ సునంద

**విందాం, మాట్లాడుకొందాం :** • మీ పరిసరాలలో ఏయే జంతువులు చూశావు? అవి ఎలా అరుస్తాయి? • నీకు ఏ జంతువు, పక్షి ఇష్టం? • ఉదయాన్నే ఏ పక్షి అరుపు వినిపిస్తుంది?

## ఉపక్రమం : అరుపుల ఆట




**ఉపాధ్యాయ సూచన :**

- పిల్లలకు వివిధ ప్రాణుల ముఖ ముసుగు (మాస్క్)లు ఇవ్వండి.
- మీరు ఏప్రాణి పేరు చెప్పి పిలిచిన ఆ మాస్క్ గల విద్యార్థి ఆ ప్రాణిలా అరుస్తూ తరగతి ముందుకు రావాలి.
- ఈ ఆట ద్వారా వివిధ ప్రాణుల అరుపులను అభ్యాసం చేయించండి.

# 24. అక్షరాల పరిచయం

ద ధ థ



దవడ



ధనుస్సు

థ

థ



ధనం



కథ

| | | | |
|---|---|---|---|
| దండ | దండన | ధర | రథం |
| దడదడ | దవడ | ధగధగ | ధనధన |

చుక్కలను కలుపుతూ, చదువుతూ రాస్తా.



పదాలను చూసి పలుకుతూ రాస్తా.

దండ  దండ  దండ  దండ

ధర  ధర  ధర  ధర  ధర

రథం  రథం  రథం  రథం

- 'ద' అక్షరముతో పదాలను రాయండి.

ద → య | వడ | డ

ఉదా: దయ

1) ________

2) ________

- గడులలోని అక్షరాలతో పదాలను రాస్తా.

| ధ | నం |
|---|---|
| ర | |

ఉదా: ధనం

________

| వ | డ |
|---|---|
| ల | |

1) ________

2) ________

| ఉ | మ |
|---|---|
| | ర |

1) ________

2) ________

| ల | త |
|---|---|
| | ల |

1) ________

2) ________

- 'ద' అక్షరాన్ని గుర్తించి, దాని క్రింద గీత గీస్తా.

ఉదా: ద డ ద డ,  మం ద,  వం ద,  ద య

- విందాం-రాద్దాం.  దండ  ధర  ధనం  రథం

# 25. టోపీల వ్యాపారి-కోతులు



చూద్దాం, మాట్లాడుకొందాం : ● చిత్రంలో మనిషి దగ్గర ఏమున్నాయి? ● వస్తువులను అమ్మేవారిని వ్యాపారి అంటారు.
● టోపీల వ్యాపారి ఎక్కడ కూర్చున్నాడు? ● కోతులు టోపీలను తీసుకొని ఏమి చేశాయి?
● కోతులు టోపీలు ఎందుకు విసిరేశాయి?

# అంగడి వీధి




చిత్రాన్ని గమనిద్దాం - మాట్లాడుకుందాం.

